
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 22 జూన్ 2024
5
తిరుపతి



ఐఐటీలో ప్రారంభమైన కేంద్రీయ విద్యాలయం

ప్రజాశక్తి- ఏర్పేడు



ఏర్పేడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) లో కేంద్రీయ విద్యాలయం ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుకునే పేద విద్యార్థులకు ఒక్కో సెక్షన్‌కి 32 మంది పిల్లల చొప్పున డైరెక్టర్ అండ్ చైర్మన్ ప్రొఫెసర్ కే ఎన్ సత్యనారాయణ వేడుకగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సమిత్ బిశ్వాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. కనగశేఖరన్, డిప్యూటీ రిజిస్ట్రార్ అండ్ లైషన్ ఆఫీసర్ చామన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో సేవలందించాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ కి ఉద్యోగోన్నతిపై బదిలీపై వెళుతున్న ప్రవీణ్‌కుమార్‌ను సహచర ఉద్యోగులు, అధికారులు వీడ్కోలు పలుకుతూ అభినందనలు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రవీణ్‌కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన విధివిధానాలు అవలంబించామనేది డాక్యుమెంటేషన్ చేయడం, రాబోయే ఎన్నికల నిర్వహణకు దిక్సూచిగా ఉపయోగ పడుతుందన్నారు. తాను కలెక్టర్‌గా మూడుసార్లు పనిచేసి, నాలుగోసారి కలెక్టర్‌గా ఇసిఐ ఆదేశాల నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ బాధ్యతను ఛాలెంజిగా తీసుకున్నట్లు చెప్పారు. నీతి నిజాయతీగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటానన్నారు. జెసి ధ్యానచంద్ర, డిఆర్ఒ పాల్గొన్నారు.



హోటల్ ఎదుట సిపిఎం నిరసన

'పిఎస్ 4' హోటల్ మూసేయాలి

సిపిఎం ధర్నాలో వి.నాగరాజు డిమాండ్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రతిష్టాత్మకమైన ఆధ్యాత్మిక కేంద్రంలో 'పిఎస్ 4 స్వీట్స్ అండ్ స్నాక్స్' రెస్టారెంట్‌ను మూసేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. వినియోగ దారులకు ఆహార పదార్థాలలో స్నేక్స్ (జెర్రి) సరాఫరా చేస్తూ, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమన్నారు. శుక్రవారం ఉదయం పిఎస్ 4 హోటల్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ పిఎస్ 4 ఘటన హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అయితే 'హోటల్ నిర్వహణ పనుల కారణంగా మూసివేసినట్లు' యాజమాన్యం బోర్డు పెట్టడం దాటవేతకు నిదర్శనమన్నారు. కుళ్లిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి, నాణ్యత లేకుండా కష్టమర్లకు వడ్డిస్తున్నారని, పదార్థాల్లో కనీసం విష జంతువులు చచ్చి పడి ఉన్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారితో సఖ్యతగా ఉంటూ హోటల్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. పిఎస్ 4 హోటల్‌ను మూసివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తిరుపతిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్‌లలో ఫుడ్‌సేఫ్టీ, హెల్త్ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, నాయకులు సాయిలక్ష్మి, జయచంద్ర, మాధవ్, ఆర్.లక్ష్మి, వేణు, బుజ్జి, పి.హేమలత, నరేంద్ర, రాధాక్రిష్ణ, ఎన్‌డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లు కూల్చడం దారుణం

వివేకానంద కాలనీ బాధితుల ధర్నా


ప్రజాశక్తి - రేణిగుంట



ప్లాట్ల అమ్మకం పేరుతో పేదల నుంచి లక్షలు వసూలు చేసిన వైసిపి నాయకులు, దళారులపై కేసు నమోదు చేయాలని ఇళ్లస్థలాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. వివేకానంద కాలనీ పేదల ఇళ్లు కూల్చడం దారుణమని నినదించింది. ఇంటి స్థలాల బాధితుల డబ్బు రికవరీ చేసేలా టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వివేకానంద కాలనీ ఇంటి స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు సెల్వరాజు పాల్గొన్నారు. రేణిగుంట డిప్యూటీ తహశీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. తహశీల్దార్ కార్యాలయం పక్కన సిబిఐడి కాలనీ, చెంగారెడ్డిపల్లి, తారకరామనగర్, సిఆర్ఎస్ క్వార్టర్స్ వెనుక చెరువు ఆక్రమణ ఎర్రమరెడ్డిపాలెం చెరువు, కరకంబాడి ఎర్రగుట్ట ఆక్రమణ మొదలైన చోట్ల వైసిపి నాయకులు ఎంఎల్ఎ సహకారంతో రెవెన్యూ అధికారులను గుప్పెట్లో పెట్టుకుని పేదల దగ్గర లక్షలు వసూలు చేశారన్నారు. 2017-18లో అప్పటి రిటైర్డ్ ఎంఆర్ఒ నరసింహులునాయుడు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వ భూముల్లో ప్లాట్ల అమ్మకాలు జరిపి కోట్లు గడించిన వారిపై, ఇంటిపట్టాలు, పన్నులు ఇచ్చిన అధికారులపై విచారణ జరిపేలా శ్రీకాళహస్తి ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, అమిదా, మల్లేశ్వరి, కరుణాకర్, హేమలత పాల్గొన్నారు.

ఆగిన 14 వెంకటగిరి డిపో బస్సు సర్వీసులు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్



వెంకటగిరి నుండి 14 బస్సు సర్వీస్‌లను నిలిపివేసినట్లు బస్టాండ్ కంట్రోల్ పాయింట్ వద్ద నోటీస్ బోర్డును ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. నిత్యం తిరుపతి, గూడూరు, నెల్లూరు, కాళహస్తికి ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు అనారోగ్య కారణాల వల్ల వైద్య సేవలకు వెళ్లే రోగులకు ఆర్టీసీ షాక్ ఇచ్చింది. వెంకటగిరి తిరుపతి, వెంకటగిరి నెల్లూరు, వెంకటగిరి కాళహస్తి, వెంకటగిరి గూడూరు మధ్య తిరిగే సర్వీస్ బస్సులు లేని కారణంగా, ప్రవేట్ బస్సుల యజమానుల కాలపరిమితి పూర్తయిన కారణంగా నిలిపేసినట్లు తెలిపారు. ఉదయం 5 గంటల నుండి ప్రయాణికులు బస్సులు సక్రమంగా లేక ఇబ్బంది పడ్డారు. ప్రజా రవాణా దష్ట్యా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు బస్ సౌకర్యాలను కల్పించాలని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. అయితే ప్రస్తుతం ఉన్న సర్వీసుల్ని నిలుపుదల చేసి ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎలా నిర్వహిస్తారో అంటూ ప్రయాణికులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రయాణికుల సమస్యలను గుర్తించి వెంకటగిరి డిపో లో ఆగిన 14 బస్ సర్వీసులను పునరుద్ధరణ చేయాలని కోరుతున్నారు.

రెండు దశాబ్దాల సారం 'తులసి' గాత్రం

ప్రజాశక్తి - తిరుపతి సిటి



తిరుపతి కళాకారిణి ఆర్.తులసిబాయ్ ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనల గాత్ర కచేరి అందరినీ ఆకట్టుకుంది. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో వారం రోజులుగా సప్తగిరి సంగీత సప్తాహం ఏడు రోజుల నిర్విరామ సంగీత ఉత్సవాల్లో భాగంగా తులసిబాయ్ గానం ఆకర్షించింది. సప్తాహం నిర్వాహకులు పున్నమరాజు మురళీకృష్ణ వాయించిన డోలు ఆకట్టుకుంది.

యోగా 'డే'



'యోగా డే' పురస్కరించుకుని స్విమ్స్‌లో యోగా చేస్తున్న స్విమ్స్ సంచాలకులు ఆర్‌వి కుమార్

వార్తలు 6లో

ప్రమాణ వేళ..ఆనంద హేళ..!



ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

నియోజకవర్గ ఎంఎల్ఎలు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. తిరుపతి జనసేన ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులుతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చ చౌదరి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా తిరుపతి నాలుగుకాళ్ల మండపం వద్ద ఎన్డీఎ కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఆరణి శివకుమార్ కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. లాల్ల... బీమ్లా.. పాటకి నేతలు, కార్యకర్తలు డ్యాన్స్ చేశారు. పొలకల మల్లికార్జున్, వూక విజయ్‌కుమార్, రాజారెడ్డి, మహేష్‌యాదవ్, ఆకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

గూడూరులో పాశం సునీల్‌కుమార్ అనుచరులు శ్రీ ధర్మరాజు దేవస్థానం పాలకమండలి మాజీ ఛైర్మన్ వాటంబేడు శివకుమార్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద సంబరాలు చేశారు. ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

వెంకటగిరి రూరల్‌లో శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కురుగొండ్ల రామకృష్ణ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. నాయకులు కెవికె ప్రసాద్, రాజేశ్వరరావు, శ్రీరామదాసు గంగాధరం, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.







దళితునిపై దాడి దారుణం : కెవిపిఎస్

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరుకు పొట్ట చేత పట్టుకొని కూలీ పనికి వచ్చిన దళిత కులానికి చెందిన బల్లవోలు నారాయణపై దాడి చేసిన ఎస్కే కాలేషా పై పోలీసులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బల్లవోలుకు చెందిన నారాయణ శుక్రవారం గూడూరు రెండో పట్టణంలోని చింపిరి నాయుడు కాల్వ వద్ద ఓ ఇంటికి దారి తలుపు బిగించేందుకు పనికి వెళ్లాడు. అక్కడ సవక నరుకుతుండగా అదే ప్రాంతానికి చెందిన కాలేషా ఇక్కడ ఏమి చేస్తున్నావ్ అంటూ దాడికి పాల్పడ్డాడు. తాను తమ యజమాని తలుపు బిగించేందుకు సవక నరుకుతున్నానని చెప్పినా వినకుండా కులం పేరుతో దూషించాడు. అక్కడే ఉన్న గడ్డపారతో పొడిచేందుకు ప్రయత్నించగా యజమాని వచ్చి కాపాడారు. 100కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ విషయమై శుక్రవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గూడూరు డివిజన్ కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, జోగి శివకుమార్ కె.శ్రీనివాసులు బాధితునితో కలిసి ఫిర్యాదు చేశారు.

శ్రీసిటీని సందర్శించిన సిఐఐ బృందం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ఆంధ్రప్రదేశ్ విజయవాడ జోన్ కు చెందిన 16 మంది భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) సభ్యుల బందం రెండు రోజులు (గురువారం, శుక్రవారం) శ్రీసిటీని సందర్శించి, ఇక్కడ తయారీ పరిశ్రమలలోని సాంకేతిక నైపుణ్యాలను అధ్యయనం చేశారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' చొరవతో శ్రీసిటీ దేశంలోని ప్రధాన పారిశ్రామిక పార్కులలో ఒకటిగా ఎలా మారిందో వివరించారు. ఈ బందానికి సిఐఐ విజయవాడ జోన్ ఛైర్మన్ డివి రవీంద్రనాథ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ వి.నాగలక్ష్మి నాయకత్వం వహించారు.

పోలీసుల పనితీరు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

ఓట్లు లెక్కింపు సందర్భంగా తిరుపతి జిల్లా పోలీసులు పనితీరు స్ఫూర్తిదాయకమని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని శిల్పారామం కన్వెన్షన్ హాల్ లో తిరుపతి, తిరుమల సబ్ డివిజన్ల, ట్రాఫిక్, సిసిఎస్, మహిళా పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వతిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన ఉదయం నుంచి రాత్రి వరకు కదలకుండా పోలీసులు ఉద్యోగం చేశారని, అధికారులు, సిబ్బందిని పేరుపేరునా జిల్లా ఎస్పీ అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ఉద్యోగం బాగా చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఇదే నిబద్ధత ఉండాలని, మీరు చేసే ఉద్యోగం ద్వారా సమాజానికి మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీలతో కలిసి పోలీస్ సిబ్బందికి స్వయంగా భోజనాన్ని వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, విమల కుమారి, డీఎస్పీలు వెంకటాద్రి, రవి మనోహరాచారి, రవికుమార్, రమణ కుమార్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



అంకిత భావంతో సేవలందించారు

శ్రీకాళహస్తిలో... ఎన్నికల విధుల్లో శ్రీకాళహస్తి సబ్ డివిజన్ శాఖా పోలీసులు అంకిత భావంతో పనిచేశారనీ, ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సర్వశక్తులు ఒడ్డారని జిల్లా అదనపు ఎస్పీ కులశేఖర్ కొనియాడారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను అభినందిస్తూ శుక్రవారం ఆర్జివి కళ్యాణమండపంలో శ్రీకాళహస్తి , రేణిగుంట సబ్-డివిజన్ల పోలీసు అధికారులు, సిబ్బందితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ సార్వతిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన ఉదయం నుంచి రాత్రి వరకు కదలకుండా పోలీసులు ఉద్యోగం చేశారనీ, ఫలితాలు వచ్చిన మరో పది రోజులు కూడా గ్రామాల్లో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లకుండా గస్తీ కాశారంటు అభినందించారు. శ్రీకాళహస్తి డిఎస్‌పి బి.ఉమా మహేశ్వర రెడ్డి, రేణిగుంట డీఎస్పీ భవ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పిఎంజె జ్యువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పిఎంజే జ్యువెలరీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఎగ్జిబిషన్ ను తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష శుక్రవారం ప్రారంభించారు. స్థానిక లక్ష్మీపురం సర్కిల్ వద్దనున్న పి.ఎల్.ఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.ఎం.జే క్లస్టర్ మేనేజర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో మూడు రోజుల పాటు పీ.ఎం.జే జ్యువెలర్స్ ప్రదర్శన, అమ్మకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ హీరో మహేష్ బాబు కుమార్తె సితార అంబాసిడర్ గా ఉన్న సితార కలెక్షన్ను ఇక్కడ అందుబాటులో ఉంచామని తెలిపారు. సరి కొత్త డిజైన్లతో మహిళలకు ఆకర్షించే ఆభరణాలను ప్రదర్శనలో విక్రయానికి ఏర్పాటు చేశామని అన్నారు. ఎగ్జిబిషన్స్ సందర్భంగా ప్రత్యేకంగా ప్రతి కొనుగోలు పై స్కీమును వినియోగదారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. మూడు రోజులులో 8 సంవత్సరాల నుంచి 80 సంవత్సరల వయసు కలిగిన అందరికి అందుబాటులో మన పీఎంజె జువెలరీస్ వారు తిరుపతి పరిసర ప్రాంతాలు వారికి అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి మేనేజర్స్ చంద్ర, సోమశేఖర్ రెడ్డి, రషీద్ పాల్గొన్నారు.



వైసిపి ఆక్రమిత భూముల్లో షాపులు తొలగించండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైసిపి హయాంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసి, నగరంలో అక్రమంగా షాపులు నిర్మించి వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం తిరుపతి అర్బన్ ఎస్‌పి కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌కు, టిటిడి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సుగుణమ్మ మాట్లాడుతూ తిరుపతి రైల్వేస్టేషన్, బస్టాండ్, శ్రీనివాసం, విష్ణునివాసం, గోవిందరాజుల స్వామి గుడి, కోనేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో 2019 నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని భక్తులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాత్రిపూట మద్యం సేవిస్తూ, దందాలు సెటిల్మెంట్లు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. అనధికారిక షాపులను ఖాళీ చేయించి, భక్తులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు చినబాబు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టండి

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట మండలంలోని అత్తూరు పంచాయతీలో, రేణిగుంట పట్టణంలో శుక్రవారం బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి పిల్లలను అంగన్వాడి సెంటర్లకు చేర్పించాలని, ప్రీస్కూల్ ,ఆటపాటలతో మంచి పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందని, అలాగే 11 సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలకు అత్తూర్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో హైస్కూల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎంఎస్కే ధనమ్మ పాల్గొన్నారు.

ప్రాంతీయ వ్యవసాయశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులుగా వి.సుమతి

ప్రజాశక్తి - క్యాంపస్



తిరుపతిలోని ప్రాంతీయ వ్యవసాయశోధనస్థానం సహ పరిశోధనా సంచాలకులుగా డా.ఉప్పుచెర్ల సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డా.సి.రమణ ప్రధాన శాస్త్రవేత్తగా బదిలీ అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దక్షిణ మండలం పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, వై.ఎస్.ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని పరిశోధనా స్థానాలు, కషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాల ద్వార రైతులకు అవసరమైన నూతన సాంకేతిక విజ్ఞానాన్ని పరిశోధించి వారికి చేరువయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా డా.సుమతి తెలిపారు.

రాష్ట్ర జేపసీలో సిఆర్‌ఎంటి మునికృష్ణయ్యకు ప్రాతినిధ్యం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఏపీ సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ ఎన్నికలు ఏవి నాగేశ్వరావు అధ్యక్షతన విజయవాడలో రెండు రోజుల క్రితం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తిరుపతి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పుత్తూరు మండలంలో సిఆర్‌ఎంటిగా పనిచేస్తున్న ఇ మునికృష్ణయ్యకి రాష్ట్ర జేఏసీ వైస్ ప్రసిడెంటుగా, శ్రీ కాళహస్తి మండలం ఏంఐఎస్‌గా పని చేస్తున్న కె మాధవయ్యకి రాష్ట్ర జేఏసీ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా వ్యవస్థలో పని చేసే అన్ని విభాగాల ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనను ఎన్నుకొన్నందుకు అన్ని విభాగాల ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ శుక్రవారం శాసన సభలో ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌కు, సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా భావించిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లవేళలా తోడుగా వుండాలని వారు ఆకాంక్షించారు.



గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందిన ఫార్మసీ విద్యార్థులు

సెవెన్ హిల్స్ ఫార్మసీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి -రామచంద్రాపురం: విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేపట్టాలని జేఎన్టీయూ ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి రమణారెడ్డి అన్నారు. వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పి రమణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు పొందేందుకు కృషి చేయాలన్నారు. కళాశాలలు ఉత్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనం తరం128 మంది బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు, కరస్పాండెంట్ సుమలత, శరవణ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి గరుడ సేవ

ప్రజాశక్తి -రామచంద్రపురం : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మోహిని అవతారంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రసన్న వెంకటేశ్వర స్వామిని మేల్కొల్పి, మూల విగ్రహానికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, వివిధ పుష్పాలతో అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన ం కల్పించారు. శ్రీవారి బంగారు కాసుల హారాన్ని గరుడ సేవలో ప్రసన్న వెంకటేశ్వర స్వామికి వినియోగించేందుకు ఊరేగింపుగా అప్పలాయగుంటకు తీసుకొచ్చారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను వాహన మండపంలో గరుడ వాహనంపై అధిష్టింపజేసి స్వామిని అలంకరించి మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, కోలాటాలు, వేదమంత్రోచ్ఛారణలతో ఊరేగించారు. తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్, సూపరింటెండెంటు శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్, శివకుమార్, అర్చకులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, చంద్రగిరి నియోజక వర్గ ఎమ్మెల్యేగా పులివర్తి నాని అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మంగళం పరిధిలోని స్థానిక జనసేన, టిడిపి ఆధ్వర్యంలో అన్న దానం చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి: శ్రీనివాసులు యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షాలపై కక్ష సాధింపు చర్యలు విస్మరించి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవ సామాజిక అభ్యున్న తికి ప్రత్యేక చర్యలు తీసుకొని వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే వుండాలి: ఎంఈఓ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బడి ఈడు పిల్లలు బడిలోనే వుండాలని ఎంఈవోలు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని తంగేళ్లపురం, పార్లపల్లి, కాటూరు వైసి కారని పాఠశాల, కారణమెట్ట హెచ్‌డబ్ల్యు పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి ఆరో తరగతి పిల్లల వరకు బడిలో చేర్పించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు బడిబాట పిల్లలుగా గుర్తించి తల్లి దండ్రులతో మాట్లాడి వారికి అవగాహన కలిగించి తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఎంఈవోలు ఎంతో కృషి, పట్టుదలతో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటి ఉపాధ్యాయులు మస్తానయ్య, పురుషోత్తం, పాఠశాల సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: 'బడికి పోదాం – బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి' అనే నినాదంతో ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి, ఎంఈవోలు వై సత్యనారాయణ, బి గోపినాథ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు విద్యార్థులతో కలిసి చిన్నగొట్టిగల్లులో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే వుండాలని అలా కాకుండా బడి మాని ఇంటి దగ్గరే వుండినా, ఎక్కడైనా పనికి వెళుతున్నా, పనికి పెట్టుకున్నా యజమాని శిక్షార్హులని పేర్కొన్నారు. ప్రతి బడి ఈడు పిల్లలు వారి వయసును బట్టి ఏ తరగతికి సరిపోతారో ఆ తరగతిలో చేర్చుకుని వారికి అవసరమైన చదువు నేర్పుతామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపాలని కోరారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి: కాంగ్రెస్



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్న నీట్ పరీక్షను రద్దు చేయాలని తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ ఎలిజిబుల్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షల్లో అనేక అవక తవకలు జరిగాయనే ఆరోపణలు రావడంతో దేశ వ్యాప్తంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో గూడూరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసనగా శుక్రవారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 30 లక్షల రూపా యలకు క్వశ్చన్ పేపర్ పరీక్షలు రాసే వారికి అమ్మినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ బిజెపి ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమా లను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులా చంద్రశేఖర్, వేమ య్య, శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, పేపర్ లీకేజీకి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీసీసీ కార్యదర్శి డాక్టర్ బత్తెయ్య నాయుడు డిమాండ్ చేశారు. నీట్ ఫలితాలపై ఎంతోమంది ప్రతిభ కలిగిన విద్యార్థుల జీవితాలు ఆధారపడి ఉన్నాయనీ, నీట్ పేపర్ లీకేజీ పై ప్రధాని మోడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

ఘనంగా యోగా దినోత్సవం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పలు పాఠశాలలో యోగా గురువు సురేష్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రధానోపాధ్యాయులు రమణయ్య, కల్లెవెట్టు, పల్లమాల, బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం (చంద్రగిరి): ఈశా ఫౌండేషన్ సభ్యులు హరి నారాయణ అన్నారు. శుక్రవారం మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ఇండోర్ స్టేడియంలో యోగడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగరాజ రామారావు, పిన్సిపల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలతో పాటూ పట్టణంలోని పలు విద్యా సంస్థలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మయూరి శ్యామ్ యాదవ్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ కృష్ణవేణి విద్యా సంస్థల ఛైర్మన్ వంకిపెంచలయ్య వివిధ విభాగాలు హెచ్‌వోడిలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : ఆరోగ్యానికి రక్షణ యోగ అని పుత్తూరు సీనియర్ సివిల్ రాఘవేంద్ర పేర్కొన్నారు. పుత్తూరు కోర్టు ఆవరణలో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బందితో కలిసి యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, న్యాయవాదులు పాల్గొన్నారు . హిమజా డిగ్రీ కళాశాలలో వైస్ ఛైర్మన్. ఎం నిషీధరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

సత్యవేడు: శ్రీసిటీలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ జనరల్ మేనేజర్ సన్యాసిరావు, యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానంలో ఎస్‌పి వి హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమల కుమారి నేర, శ్రీనివాసరావు, డిఎస్పీలు రవి మనోహర ఆచారి, రవికుమార్, నరసింగప్ప పాల్గొన్నారు. కచ్చపి ఆడిటోరియం ఆవరణలో పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆరణి శివ కుమార్, ఆర్యాట్ కృష్ణ ప్రసాద్, జగన్నాథం, కైలాస్ సింగ్, చలపతి, కూరపాటి సురేష్, వంశీ పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం హోమియో వైద్యశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రసన్న లక్ష్మి, మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయంతి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. మంగళం ట్రెండ్స్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ఉప విద్యాధికారి బాలాజీ, ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ విశిష్టతను ఆసనాల ద్వారా వివరించారు. ఎఎస్‌ఏ సీఎంవో సురేష్, శివశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రాధాదేవి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఆంధ్ర ప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్రను నారీశక్తి అవార్డు గ్రహీత కె రాధాదేవి శుక్రవారం మర్యాద పూర్వగా కలిశారు. శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు రవీంద్రకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మీ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి, సిరి సౌభాగ్యాలు తేవాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పలువురు మంత్రులు మర్యాదపూర్వ కలిసి అభినందనలు తెలిపారు.

క్రైం న్యూస్

ఆర్‌టిసి బస్సు ఢీ
కార్మికుడు మృతి

ప్రజాశక్తి -తడ: ఆర్‌టిసి బస్సు ఢీకొని కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..తడ మండలం లోని మాంబట్టు గ్రామ సమీపంలోని అపాచీ కంపెనీకి చెందిన కార్మికుడు బి. వంశీ విద్యానగర్‌లో నివసిస్తున్నాడు. ఉపాధి నిమిత్తం గురువారం ఆ పరిశ్రమలో పనిలో చేరిన వంశీ శుక్రవారం డ్యూటీకి సమయం అయిపోతోందని ఆదుర్దాతో గుర్తింపు కార్డు తీసుకుని స్కూటీపై బయలుదేరాడు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత నేషనల్ హైవే కాదలూరును సమీపిస్తుండగా ఆర్‌టిసి బస్సు వేగంగా ఓవర్ టేక్ చేయబోయి స్కూటీని ఢీకొంది. వంశీ వాహనాన్ని అదుపు చేసే ప్రయత్నంలో తడబడ్డాడు. అప్పటికే దూసుకొచ్చిన బస్సు వాహనాన్ని ఢీకొనడంతో వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. కార్మికుడికి పెళ్లై భార్య, చిన్న బిడ్డ, మంచంలో నుండి లేవలేని తల్లి వున్నారు. కుటుంబానికి ఆధారమైన పెద్ద దిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబం అనాథగా మారింది. ప్రమాదం కారణంగా నేషనల్ హైవేపై స్తంభించిన ట్రాఫిక్‌ను తొలగించడానికి పోలీసులు రెండు గంటల పాటు శ్రమించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం వారి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు విద్యాకానుక పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని పెనుగడ్డం పంచాయతీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులకు విద్యా కానుకను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనుగడ్డం పంచాయతీ మాజీ సర్పంచ్, టిడిపి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గూబరాజు, సుందర బాబు, టిడిపి సీనియర్ నాయకులు ఇ మనోహర్ నాయుడు హాజర య్యారు.

విద్యుత్ తీగలు తగిలి గేదెలు మృతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రమాద వశాత్తు విద్యుత్తు తీగలు తగిలి తొమ్మిది గేదెలు మృతి చెందిన సంఘటన చిల్లకూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తిమ్మనగారి పాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి , జనార్థన్ రెడ్డి , యానాది రెడ్డి , సుమన్‌లకు చెందిన 9 గేదెలు చిల్లకూరు మండల పరిధిలోని ముత్యాల పాడు చెరువులో మేతకు వెళ్లాయి. పక్కనే విద్యుత్తు తీగలు తెగిపడి ఉండడంతో గేదెలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు తొమ్మిది గేదెలు ఒకే సారి మృతి చెందడంతో బాధితులు తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వీటి విలువ 4.5 లక్షల రూపాయలు వరకు ఉంటుం దన్నారు. ప్రమాదకరంగా వున్న విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి మూగజీవాల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

నేడు తిరుపతిలో విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి విద్యుత్ సబ్–డివిజన్–2 పరిధిలోని మాధవ నగర్ విద్యుత్ ఉప కేంద్రం, ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న 33/11కెవి సబ్ స్టేషన్ లైన్స్ నిర్వహణ, ట్రీ కటింగ్ ఏర్పాటు కారణంగా 22వ తేది శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. ఈ కారణంగా పట్టణ పరిధిలోని శివ జ్యోతినగర్, సత్య నారాయణ పురం , జీవకోన , విజయపురం, ఎర్రమిట్ట, లీలా మహల్ సర్కిల్, ఎంకె నాయుడు కాలనీ, అవిలాల, అన్నమయ్య నగర్, ఆంధ్ర బ్యాంక్ కాలనీ, ధనలక్ష్మి నగర్ కాలనీ, వాణి నగర్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు.